
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 21 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 5



## మంత్రి తుమ్మలను మర్యాద పూర్వకంగా కలిసిన చాంబర్ ఆఫ్ కామర్స్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ ,ఖమ్మం కు నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి సోమ నర్సింహారావు (జివై నరేష్ ), ఉపాధ్యక్షుడు బత్తిన నర్సింహారావు (బిఎన్), కోశాధికారి తల్లాడ రమేష్ గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి చాంబర్ కొత్త కార్యవర్గాన్ని అభినందిస్తూ, ఖమ్మం వ్యాపారాభివృద్ధికి ,వాణిజ్య రంగాల అభివృద్ధికి ఛాంబర్ కీలకపాత్ర పోషిస్తుందని, కొత్తగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులు మరింత సేవాభావంతో పని చేసి వ్యాపార వర్గాల సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని సూచించారు.నూతన పాలక వర్గ సభ్యులు తమను ఆశీర్వదించిన మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వ్యాపార వేత్తల కోసం పారదర్శకతతో,నిబద్ధతతో పని చేస్తామని హామీ ఇచ్చారు.




## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
- 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం
- గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి,సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ,ఓటర్ జాబితా తయారీపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొనగా, కలెక్టరేట్ నుంచి పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలను కుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాలు ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళికలు అందించాలని అన్నారు.పంచాయతీ తుది ఓటర్ జాబితాకు సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించి, ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘనపై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ,వార్డులకు సంబంధించి రిజర్వేషన్ ప్రక్రియ ఖరారు చేసి చెక్ చేసుకోవాలని,ప్రతి వర్గంలో మహిళలకు రిజర్వేషన్ 50 శాతం అమలు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతి అధికారి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారులు విజయలక్ష్మి , రాంబాబు, ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పుస్తక పఠనమే... వ్యక్తిత్వ వికాసానికి పునాది

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పుస్తక పఠనమే , ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు తమ వ్యక్తిత్వవికాసానికి,మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తుందని ప్రముఖ కవి విమర్శకులు విశ్రాంత తెలుగు అధ్యాపకులు డా.సీతారాం అన్నారు. గురువారం ఎస్.ఆర్.బి. జి.ఎన్.ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి అధ్యక్షతన గ్రంథాలయ విభాగం నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు.ఎంత విస్తృత పుస్తక పఠనం చేస్తామో అంత ప్రాపంచిక జ్ఞానం, జీవితం పట్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుందనితెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రకృతి వైద్యులు, డా.పి.సి.వి స్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ప్రకృతి సిద్ధమైన జీవన విధానాన్ని అవలంబించిపుడు, చదువు పట్ల ఏకాగ్రత, మానసిక ఒత్తిడి లేని ప్రశాంత జీవితాన్ని గడపవచ్చని తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయధికారిణి ఎస్.లలితకుమారి మాట్లాడుతూ అద్భుతమైన కళాశాల గ్రంథాలయాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా గ్రంథాలయానికి ధీటుగా కళాశాల గ్రంథాలయం ఉందని ప్రశంసించారు. అనంతరం కళాశాల గ్రంథాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పి.విజయ్ కుమార్ గతవారం రోజులుగా నిర్వహించిన వివిధ కార్యక్రమాల నివేదిక ను వెల్లడించారు.వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్,, పుస్తక పఠన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మెమెంటో తోపాటు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, డా.ఏనర్సమ్మ, డా.జెఅనురాధ, డా.బంగారి, డా.కార్తీక్, డా.కిరణ్ , వివిధ విభాగాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నాలుగుదశాబ్దాల చరిత్ర కలిగిన
## మధిర బస్టాండ్ కనుమరుగు

- అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా నాడు శంకుస్థాపన
- జలగం వెంగళరావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం
- అభివృద్ధి ఆధునికరణలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో కొత్త బస్టాండ్ కు శ్రీకారం

**మధిర ప్రజా జ్యోతి** మధిర పాత బస్టాండ్—నాలుగు దశాబ్దాలుగా ప్రజల రాకపోకలకు, రాజకీయ చరిత్రకు, ప్రజా అభివృద్ధికి నిశ్శబ్ద సాక్షిగా నిలిచిన ఈ బస్టాండ్ 1984 ఏప్రిల్ లో ఆ నాటి ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ఆరాధ దైవం అన్న నందమూరి తారక రామారావు గారి చేతులమీదుగా శంకుస్థాపన పొందింది. అనంతరం 1990 అక్టోబర్ 26న జలగం వెంగళరావు, బోడెపూడి వెంకటేశ్వరరావు గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగడంతో మధిరలో రవాణా రంగం కొత్త దశలోకి ప్రవేశించింది. ఆ రోజులు... ఆ సందడి... అన్న గారి



అడుగుజాడలు—మధిర ప్రజలు నేటికీ మరిచిపోలేని జ్ఞాపకాలు. సుమారు 40 సంవత్సరాల ప్రయాణంలో ఈ బస్టాండ్ ఎన్నోమార్పులను చూసిన... కాలచక్రం మాత్రం తన గమనాన్ని ఆపలేదు. పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న వాహన రద్దీ, ఆధునిక సౌకర్యాలపై పెరుగుతున్న డిమాండ్... ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో కోట్ల రూపాయల నిధులతో కొత్త బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన జరగడం మధిరకు మరో అభివృద్ధి శకానికి నాంది పలికింది. అయితే "అన్న ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన బస్టాండ్ గుర్తులు ఇలా అంతరించిపోతున్నాయా?" అనే భావన కొంతమందిలో కనిపించినా—ప్రజా సౌకర్యాల కోసం కొత్త వరవడిని స్వాగతించే భావం ఎక్కువగానే ఉంది. పాత బస్టాండ్ తన చరిత్రను ముగిస్తున్నా, కొత్త బస్టాండ్ ఆరంభం మధిర పట్టణానికి మరొక కొత్త అధ్యాయం, కొత్త శకం తెరవనుంది.

# నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయింపు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు,సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సజావుగా జరగడం లేదని తెలిపారు. జిల్లాలో ఉన్న 71 రైస్ మిల్లుల్లో ఇప్పటి వరకు 63 రైస్ మిల్లర్లు మాత్రమే బ్యాంకు గ్యారంటీలు సమర్పించారని, మిగిలిన 8 మిల్లులకు ఎట్టి పరిస్థితులలో ధాన్యం కేటాయింపులు జరగవని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.8 మిల్లులు గతంలో పెండింగ్ ఉన్న రైస్ డెలివరీ పూర్తి చేసి, బ్యాంక్ గ్యారంటీలు సమర్పిస్తే ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 10 శాతం బ్యాంకు గ్యారంటీ, పెండింగ్ యాసంగి రైస్ డెలివరీ పూర్తి చేయని పక్షంలో రైస్ మిల్లులకు గోడౌన్ ట్యాగ్ చేయడం జరగదని అన్నారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం తీసుకున్న ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా యాసంగి కేటాయింపు తీసుకోవాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సీజన్ లో 2 నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లర్లకు కేటాయించాల్సి ఉంటుందని, దీనికి అనుగుణంగా మిల్లర్లు కొల్లేటరల్ బ్యాంకు గ్యారంటీ సిద్దం చేసుకోవాలని అన్నారు.రైస్ డెలివరీకి సంబంధించి గోదాముల సమస్య పరిష్కారం కోసం నూతన గోదాముల నిర్మాణం చేపట్టామని అన్నారు. రైస్ మిల్లులకు ఉన్న వివిధ సమస్యల సంబంధించి దరఖాస్తులు అందిస్తే ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు.సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి సీజన్ 1,70,000 మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుందని, ఇక్కడ గోదాముల ప్లేస్ సరిపోయేంత లేదని అన్నారు. గోడౌన్ సమస్య వల్ల దూర ప్రాంతాలకు బియ్యం డెలివరి సమయంలో రవాణా ఖర్చులు అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, మిల్లర్ లు,తదితరులు పాల్గొన్నారు.

## రిమోట్ కంట్రోల్ తో తూకంలో రైతులను మోసం చేస్తున్న దళారుల పై పిడి యాక్ట్ నమోదు చేయాలి

- తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పత్తి, మిర్చి ఎలక్ట్రిక్ కటాలు రిమోట్ కంట్రోల్ తో తూకం తక్కువ చూపించి రైతులను వరుస గా మోసం చేస్తున్న దళారుల పై పిడి యాక్ట్ నమోదు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం రైతు సంఘం ఆఫీస్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశం లో రమేష్,రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక గ్రామాల్లో రైతులు నుంచి పత్తి, మిర్చి కొనుగోలు చేస్తూ ఎలక్ట్రిక్ కోటాల్లో తూకం రిమోట్ కంట్రోల్ తో తక్కువ చూపుతూ మోసం చేస్తున్న దళారుల పై పిడి యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అసలు పంటలు దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు అని ప్రభుత్వ కొనుగోలు,వ్యవసాయ మార్కెట్లో తక్కువ ధరలు రైతులు తమ ఇండ్లు వద్ద వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు కి మొగ్గు చూపుతున్నారు అని దీని అసార చేసుకుని దళారులు రైతులను భారీగా మోసం చేస్తున్నారని రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా సాహెబ్, వాసిరెడ్డి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు కుసుపూడి మధు, సొసైటీ డైరెక్టర్ తాటికొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలను సందర్శించిన డైరెక్టర్



**కారేపల్లి, నవంబర్ 20, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి మోడల్ పాఠశాల, కళాశాలను గురువారం రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీనివాస్ చారి సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ లైబ్రరీ, టాయిలెట్స్ , స్పోర్ట్స్ రూమ్, కిచెన్, స్టోర్ రూమ్ , హాస్టల్, పాఠశాల గ్రౌండ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోవు పదవవ తరగతి పరీక్షలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డి. జయ రాజు , కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ ప్రవీణ్ , మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎలియట్ ప్రేమ్ కుమార్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవా సంఘం, నవశకం ఆధ్వర్యంలో రమేష్ కు సన్మానం



**బోనకల్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి )** బోనకల్ మండల కేంద్రంలో అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు అంబేద్కర్ నాగరాజు,బోనకల్ మండల ఇంచార్జ్ తోటపల్లి సురేష్, మరియు, అంబేద్కర్ సేవా సంఘం ముదిగొండ మండల ఇంచార్జ్ నారాపొంగు సైదులు ఆధ్వర్యంలో మేకల రమేష్ కు సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా, అంబేద్కర్ నాగరాజు మాట్లాడుతూ మేకల రమేష్ నవ శకం సంఘాన్ని స్థాపించి ,పేదలకు వృద్ధులకు చేస్తున్న మంచిని, మరియు గ్రామీణ వైద్యుడిగా ప్రజలకు వివిధ రకాలుగా తనకు తోచినంతలో, సహాయపడుతున్న రమేష్ ను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్లు మండల సిపిఐ ఇన్చార్జి యంగల ఆనందరావు, కలకోట ఎంపిటిసి కనకయ్య, మాగి ముఖేష్, మంద అశోక్, ఇరుగు పుల్లారావు, వివిధ హోదాలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు.

## నవ శకం ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



**ముదిగొండ నవంబర్ 20( ప్రజా జ్యోతి )** బోనకల్ మండల కేంద్రంలో ఉన్న వృద్ధాశ్రమంలో ఫోర్ ఫీలింగ్ కేర్ సెంటర్ నందు నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ఆధ్వర్యంలో, బోనకల్లు, చింతకాని, ముదిగొండ, మండలాల ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్, చింతకాని మండలం నవ శకం ఇంచార్జ్, అంబేద్కర్ నాగరాజు,బోనకల్ నవ శకం ఇంచార్జ్ తోటపల్లి సురేష్, ముదిగొండ మండల ఇంచార్జ్ నారాపొంగు సైదులు, చింతకాని మండలం మాజీ ఎంపీపీ పూర్ణయ్య,మరియు అమ్మ శ్యాము బోనకల్ సిపిఐ మండల అధ్యక్షులు, వెంగళ ఆనందరావు, కలకోట ఎంపీటీసీ, కనకయ్య, తోటపల్లి తిరుపతిరావు, మాగి ముఖేష్, ఇరుగు పుల్లారావు, మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల నుండి లంచం తీసుకున్న శివ మాధవరావు రేగళ్ళపాడు సెక్రటరీ సస్పెండ్



**సత్తుపల్లి నవంబర్20(ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఎలాంటి అవినీతికి తావు లేకుండా, చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం కొంతమంది అధికారుల వల్ల అభాసుపాలు కావడానికి ఎట్టి పరిస్థితుల్లో సహించదు అనడానికి నిదర్శనంగా, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల నుండి లంచం తీసుకున్న రేగళ్ళపాడు పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ సత్తుపల్లి మండలం రేగళ్లపాడు గ్రామపంచాయతీ లోని లబ్ధిదారులు టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి రేగళ్లపాడు గ్రామపంచాయతీ సెక్రటరీ శివ మాధవరావు పై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ వద్ద డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై వెంటనే స్పందించిన హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ విచారణ అధికారిగా పీడీ శ్రీనివాస్ ను నియమించి పూర్తిస్థాయి విచారణ జరిపి, నివేదిక అందిన వెంటనే జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. హౌసింగ్ ఎండి ఆదేశాలు అందిన వెంటనే ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ బుధవారం సాయంత్రం రేగళ్లపాడు గ్రామపంచాయతీ సెక్రటరీ శివ మాధవరావును సస్పెండ్ చేసినారు.

## తెలంగాణ సహకార సంఘం యూనియన్ ఆధ్వర్యంలో సామినేని వెంకటేశ్వరరావు కి సన్మానం



**ముదిగొండ, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సహకార సంఘం యూనియన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నవంబర్ 14 నుండి నవంబర్ 20వ తారీకు వరకు నిర్వహిస్తున్న అఖిలభారత 72వ సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా మేడేపల్లి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులుగా 25 సంవత్సరాల నుండి ఏకగ్రీవంగా సేవలందిస్తున్న సామినేని వెంకటేశ్వరరావు సేవలను గుర్తిస్తూ హైదరాబాద్ లో తెలంగాణ సహకార సంఘం యూనియన్ వారి ఆధ్వర్యంలో సామినేని వెంకటేశ్వరరావు ని సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సహకార యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నపూర్ణ జాయింట్ రిజిస్టర్ రమాదేవి మాజీ డిస్ట్రిబ్ చైర్మన్ కొండూరు రవీంద్రరావు పాల్గొన్నారు. 25 సంవత్సరాలు మేడేపల్లి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులుగా సామినేని.వెంకటేశ్వరరావు కి అవార్డు రావడం పట్ల ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు గారతన హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేశారు. ఇలాంటి అవార్డులు మరెన్నో తీసుకోవాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం నిర్మాణానికి ఎకరం భూమి స్థలం మంజూరు

- డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్
- నెరవేరిన దశాబ్దాల కాంగ్రెస్ పార్టీ కల



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం కొత్త బస్టాండ్ దగ్గర ఒక ఎకరం స్థలం మంజూరు చేసింది. స్థలాన్ని డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్ కాంగ్రెస్ నేతలు సందర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తరపున ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తరపున డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్ ను అభినందించారు.

## త్రివేణి విద్యార్థికి ఇంటర్నేషనల్ డాన్స్, మ్యూజిక్ ఫెస్ట్ 25 లో ఘనంగా సన్మానం





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించన ఇంటర్నేషనల్ డాన్స్,మ్యూజిక్ ఫెస్ట్ 25 లో ఖమ్మం త్రివేణి పాఠశాల 8వ తరగతికి చెందిన లక్ష్మీ తేజ స్విని కి సంగీత కిరణం అవార్డు సాధించింది. కార్యక్రమం అనంతరం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీ తేజస్విని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి లక్ష్మీ తేజస్విని ని అభినందించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలి: డిపిఆర్ఓ గౌస్

♦ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డిపిఆర్ఓ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలని డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ అన్నారు. డిపిఆర్ఓ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల మన వ్యక్తిత్వం పెరుగుతుందని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో పుస్తక పఠనం అలవాటు పెంచాలని అన్నారు. పుస్తకాలు జ్ఞాన ధనాగారాలని, పుస్తకాలు లభించే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయంలో ఉద్యోగార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలు ఏర్పాటు చేశామని,అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.పుస్తకాలు మనసుకు దివిటిలని,భవిష్యత్ తరాలు జ్ఞానం వైపు నడవాలంటే ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా నిలవాలని డిపిఆర్వో తెలిపారు.గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతుల ప్రధానం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కటుకోజ్వుల రమేష్ రచించిన మరో గ్రంథాలయ ఉద్యమం కవితను డిపిఆర్వో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. కరుణ కుమారి,గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెవిఎస్ఎల్ఎన్.రాజు,కార్యదర్శి ఎం.డి. ఇమామ్, ఉద్యోగులు జె.భాస్కర్,సిహెచ్.శ్రీనివాస్,వి.అఖిల్,ఎం.రోహిత్, ఎస్.లలిత కుమారి, కె.విజయకుమారి, బి.నాగలక్ష్మి, ఎం.సుమలత, కె.రవి బాబు, బి.బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఫోన్ల అప్పగింత

♦ సిఐ వడ్డేపల్లి మురళి




**ముదిగొండ నవంబర్ 20(ప్రజా జ్యోతి)** ముదిగొండతో పాట మండల పరిధిలోని ఆయా గ్రామలకు చెందిన కొందరు ఫోన్లు పోగొట్టుకున్నారు. అందులో 5 మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి గురువారం బాధితులకు అప్పగించినట్లు సీఐ మురళీ తెలిపారు. సుమారు సెల్ ఫోన్ల విలువ లక్ష రూపాయలు ఉంటుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీలో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు. తమ సెల్ ఫోన్లను రికవరీ చేసి అప్పగించిన సీఐ మురళీకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరిత, ఏఎస్ఐ శ్రీనివాసులు ఉన్నారు.

## కనకదుర్గ కాటన్ మిల్ లో సిసిఐ కొనుగోళ్ళ ను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర ప్రజా జ్యోతి** దెందుకూరు పరిధిలో కనకదుర్గ కాటన్ మిల్ నందు సిసిఐ ద్వారా కొనుగోలు చేస్తున్న పత్తి కొనుగోళ్ళను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు. ముందుగా పత్తి అమ్ముకోవడానికి వచ్చిన రైతులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయ అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న మిల్లు యజమాని, కాటన్ ప్రోక్యుర్ ఆఫీసర్ తో మాట్లాడి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తేమ శాతంలో కొంత వెసులుబాటు ఇవ్వాలని కోరారు తరువాత కాటన్ జిన్నింగ్ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు వీరి వెంట మార్కెటింగ్ సిబ్బంది మరియు రైతులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, గంట వెంకటేశ్వరావు తదితర రైతులు పాల్గొన్నారు.

## కేసు నరసమ్మ మృతదేహానికి కాంగ్రెస్ కండువా కప్పి నివాళ్లులు అర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మరియు కాంగ్రెస్ నాయకులు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలం కాచవరం గ్రామంలో ఈరోజు అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కేసు నరసమ్మ గారి మృతదేహానికి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు కంచర్ల వెంకట్ నర్సయ్య, గుడేటి బాబురావు, పిల్లి బోసు బాబు, మండల కమిటీ నాయకులు షేక్ జానీ భాష, దేవరకొండ శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్, దేవరకొండ ఏడుకొండలు, దేవరాల చిన్నారి, కాచవరం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కేసు మల్లికార్జున వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు, పుస్తకాలు జ్ఞానాన్ని పెంపొందిస్తాయి

♦ ఫోన్ వదలండి... పుస్తకం పట్టండి



**సత్తుపల్లి, నవంబర్20 (ప్రజాజ్యోతి)** 58వ జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు సత్తుపల్లి శాఖా గ్రంథాలయాన్ని సందర్శించారు. అక్కడ వివిధ రకాల అరుదైన పుస్తకాలను, చారిత్రక గ్రంథాలను పరిశీలించారు. వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కథలు పుస్తకాలు, ప్రముఖుల జీవిత చరిత్రలకు సంబంధించిన పుస్తకాలు, చరిత్ర సంస్కృతి , ప్రముఖుల విజయ గాదులకు పుస్తకాలను పరిశీలించారు. పుస్తక ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకులు మల్లికార్జున రావు మాట్లాడుతూ... గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు... విజ్ఞాన భాండాగారాలు. బుక్ రీడింగ్ తో విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సెల్ఫోన్ వ్యసనము వదిలి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ జ్ఞానానికి నిలయమైన గ్రంథాలయం అందరికీ ఉచితంగా జ్ఞానం అందిస్తుంది అన్నారు.

## విద్యార్థుల కల నెరవేరింది

♦ కొత్త బల్లాలతో దర్శనమిస్తున్న తరగతి గది



**ముదిగొండ నవంబర్ 20 (ప్రజా జ్యోతి)** ముదిగొండ మండలం ముత్తారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాల కొత్త బల్లాలతో తరగతి గదులు దర్శనమిస్తున్నాయి. దీని ద్వారా విద్యార్థుల ఎన్నో సంవత్సరాల కల నెరవేరినట్లు అయింది. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు ఉన్న శ్రద్ధ వెలకట్టలేనిది. ప్రైవేటు విద్య సంస్థలకు దీటుగా ఈ పాఠశాల విద్యతోపాటు విద్యార్థులు కూర్చొని పాఠాలు వినే విధంగా అతి విలువైన బల్లాలు ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థలకు దీటుగా మా పాఠశాల విద్యా బోధన ఉన్నదని ప్రవేటు విద్య సంస్థలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించి మీ పిల్లలను మన పాఠశాలలో చేర్చి చదివించాలని ప్రభుత్వ అందిస్తున్న ఉచిత పథకాలను వినియోగించుకోవాలని అన్నారు.

## నేడు భక్త రామదాసు కళాక్షేత్రంలో అందెశ్రీ సంస్కరణ సభ

♦ ఉద్యమాభినందనలతో అందెశ్రీ మిత్రులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేడు భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే అందెశ్రీ సంస్మరణ సభ కు రావలసిందిగా విజ్ఞప్తి చేస్తూ విశ్వకవి,రచయిత, తెలంగాణ గీతం గేయ రచయిత అందె శ్రీ సంస్మరణ సభను నేడు భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు సాయంత్రం 5:00 గంటల నుండి నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ సి.కాశీం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్, విమలక్క అరుణోదయ అధ్యక్షురాలు,జయరాజు ప్రజాకవి, ఏపూరి సోమన్న కవి గాయకులు, పరకాల నాగన్న అరుణోదయ,హాజరవుతున్నారుఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారులు,ప్రజాసంఘాల నాయకులు,ప్రజాస్వామికవాదులు,కవులు,కళాకారులు,మహిళలు,విద్యార్థి సంఘాలు,జర్నలిస్టులు,ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు,డాక్టర్లు,లాయర్లు,ప్రజలు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## తుమ్మల యుగంధర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన చాంబర్ ఆఫ్ కామర్స్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ ,ఖమ్మం కు నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి సోమ నర్సింహారావు (జివై నరేష్ ), ఉపాధ్యక్షుడు బత్తిన నర్సింహారావు (బిఎన్), కోశాధికారి తల్లాడ రమేష్ గురువారం తుమ్మల యుగంధర్ ని మర్యాదపూర్వకంగా కలసి సన్మానించటం జరిగింది. ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన ఛాంబర్ పాలక వర్గ సభ్యులను తుమ్మల యుగంధర్ అభినందించారు.

## మొక్కజొన్న సాగు రైతులకు ప్రైవేట్ కంపెనీలతో అగ్రిమెంట్ చేయించాలి.

- సీపీఎం పార్టీ నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి




**కల్లూరు నవంబర్ 20 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణం సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అధిక వర్షపాతం కారణంగా పత్తి పంట దిగుబడి బాగా తగ్గి రైతులు నష్టపోయారు. పత్తి పంట స్తానంలో రైతులు మొక్కజొన్న పంట సాగు చేస్తున్నారు. విత్తన ఉత్పత్తి ప్రైవేటు కంపెనీలు రాశీ,బేయర్ వంటి అనేక కార్పోరేట్ కంపెనీలు రైతులతో అగ్రిమెంట్ చేయకుండా మొక్కజొన్న విత్తనాలను రైతులు సాగు చేస్తున్నారు కాబట్టి రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు కంపెనీలతో అగ్రిమెంట్ చేయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ శాఖ అధికారులు తెలిసి కూడా తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అగ్రిమెంట్ చేయమని అడిగితే రైతులకు విత్తనాలు ఇవ్వలేదని ఆయన అన్నారు. కల్లూరు మండలం లో ఇప్పటికే దాదాపు రెండు వందల ఎకరాల్లో మొక్కజొన్న పంట విత్తనాలు సాగు చేస్తున్నారని అట్టి రైతులకు వెంటనే అగ్రిమెంట్ చేయించాలని లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అధికారులను హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గం సభ్యులు తన్నీరు క్రిష్ణార్జునరావు,శీలం పకీరమ్మ,మండల కమిటీ సభ్యులు తన్నీరు క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకురాలు సీతారావమ్మకు నివాళులర్పించిన మట్టా



**వేంసూరు, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** వేంసూరు మండలం-కోండిగట్ల గ్రామానికి చెందిన కారుమంచి సత్యనారాయణ, వెంకటేశ్వరరావు తల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కారుమంచి సీతారావమ్మ మరణించగా వారి పార్ధివాదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవా సంఘం, నవశకం ఆధ్వర్యంలో నారాపొంగు సైదులు కు సన్మానం

- నవ శకం ముదిగొండ మండల ఇన్చార్జిగా సైదులు



**ముదిగొండ నవంబర్ 20 (ప్రజా జ్యోతి)** బోనకల్ మండల కేంద్రంలో నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు అంబేద్కర్ నాగ రాజు, బోనకల్ మండల ఇన్చార్జ్ తోట పల్లి సురేష్ ఆధ్వర్యంలో నారాపొంగు సైదులు కు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ నారాపొంగు సైదులు ఒక రిపోర్టర్ గా పేదలకు వృద్ధులకు చేస్తున్న మంచి పనిని వివిధ రకాలుగా తనకు తోచినంతలో, సహాయపడు తున్న, సైదులు ను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం నవ శకం ఇన్చార్జి, అంబేద్కర్ నాగ రాజు,బోనకల్ నవ శకం ఇన్చార్జి తోటపల్లి సురేష్, చింతకాని మండలం మాజీ ఎంపీపీ, పూర్ణయ్య,మరియు మధిర నియోజకవర్గం స్వేరో అధ్యక్షులు శాంపొంగు శ్యామ్, బోనకల్ సిపిఐ మండల అధ్యక్షులు వెంగళ ఆనందరావు, కలకోట ఎంపీటీసీ కనకయ్య,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తోటపల్లి తిరుపతిరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు మర్రి కరణం, మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్, మధిర నియోజకవర్గం ఆర్సి ప్రజా గొంతుక రిపోర్టర్ ఇరుగు పుల్లారావు, మధిర నియోజకవర్గం ఆర్సి మనస్సాక్షి రిపోర్టర్ మంద అశోక్, అరుణ్, సిపిఐ సీనియర్ నాయకులు ఏసు, బోనకల్ మండల రిపోర్టర్ అంతోటి రవి, నాగిలిగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్, నాగలవంచ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న, పాల్గొన్నారు

## శ్రీ కాశ్మీర మహా దేవ పుణ్యక్షేత్రంలో

# మారు మ్రోగిన శివ నామ స్మరణం

- మహా అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్
- శివయ్యకు108 కేజీల అన్నాభిషేకం





**కల్లూరు నవంబర్ 20 ప్రజాజ్యోతి** కార్తీక మాసం సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కాశ్మీర మహా పుణ్యక్షేత్రం (కల్లూరప్పయ్య దేవాలయం)లో 108 కేజీల అన్నాభిషేకం కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గురువారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కాశ్మీర్ మహాదేవ పుణ్యక్షేత్రంలో 3000 మందికి కార్తీక్ మాసం సందర్భంగా మహా అన్నప్రసాద కార్యక్రమం లో మట్ట దయానంద్ ప్రత్యేకంగా పాల్గొని భక్తులకు మహా అన్న ప్రసాదాలను వడ్డించి భక్తులతో కలిసి కార్తీక మాసం మహా అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులతో కార్తీక మాసం విశేషాలను శివాలయంలో జరిగిన కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు పురాతన కాలంనాటి ఈ ఆలయానికి పూర్వవైభవం తెచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఎంత కృషి చేస్తున్నారని, సత్తుపల్లి నియోజకవర్గంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఏకైక మహిళ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట అని అదేవిధంగా తూర్పులోకారంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పైలెట్ ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు.ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల తో కలిసి గృహ సందర్శనలో పాల్గొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కల్లూరు మండల వ్యాప్తంగా ప్రజలు తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో విజయాన్ని పట్టా కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, శివాలయం ఆలయ చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, కల్లూరు పుల్లయ్య బంజర, తూర్పులోకారం, పడమరలోకారం, గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీ కాశ్మీర్ మహా పుణ్య క్షేత్ర భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలో మధిర మండలం విద్యార్థుల హవా

**మధిర ప్రజా జ్యోతి** జిల్లా పరిషత్ హై స్కూల్ (జడ్.పి.హెచ్.ఎస్), కల్లూరు లో నిర్వహించిన సీనియర్ బాయ్స్ & గర్ల్స్ ఎస్ జి ఎఫ్ కో– కో పోటీలకు మధిర మండలం నుండి పదిమంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం మన మండలానికి గర్వకారణం. సిరిపురం బాలికల విభాగం నుండి చైతన్య రెడ్డి, కొంపల్లి పౌర్ణమి, శీలం అక్షిత రెడ్డి, షేక్ సల్మా సిరిపురం బాలుర విభాగం నుండి అనోజ్ కుమార్, కనకపుడి ఉజ్వల్ కుమార్ మైనారిటీ స్కూల్, మధిర బాయ్స్ నుండి : నరసింహ, జావీద్, ఇతరులుఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ తాసిల్దార్ రాంబాబు ఎం.డి.ఓ వెంకటేశ్వర్లు , కమిషనర్ సంపత్ కుమార్ ఎంఈఓ ప్రభాకర్ గారు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ జి ఎఫ్ జాయింట్ సెక్రెటరీ మరియు మండల సెక్రెటరీ వై చిన్ని మండల సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు చైతన్య, వేణు, సునీల్, శ్రీనివాసరెడ్డి, విద్యార్థులను మరియు కోచ్ కోటి, సైదులను ప్రత్యేకంగా అభినందించారు



# చలి తీవ్రత పెరుగుతున్న వేళ..
# ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ముఖ్యంగా చిన్నారుల పట్ల జాగ్రత్త వహించండి

**మధిర ప్రజా జ్యోతి** శీతాకాలంలో ఫ్లూ వల్ల న్యుమోనియా వంటి తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, గుండె జబ్బులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.ఫ్లూ లక్షణాలు సాధారణ జలుబు కంటే ఎక్కువగా ఉండి జ్వరం, ఒళ్ళు నొప్పులు, దగ్గు, విపరీతమైన అలసటతో వస్తాయి. కాబట్టి, శీతాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని ప్రముఖ వైద్యులు కనకపుడి అనిల్ కుమార్ పేర్కొన్నారు

♦ ఈ జాగ్రత్తలు తీసుకోండి


చల్లని గాలి ముక్కు, ఊపిరితిత్తులకు నేరుగా చేరుతుంది, కాబట్టి బయటకు వెళ్ళేటప్పుడు మఫ్లర్ లేదా మాస్క్ ధరించండి.
ఈ సీజన్‌లో వైరస్‌లు త్వరగా వ్యాపిస్తాయి, కాబట్టి మీ చేతులను తరచుగా కడుక్కోండి లేదా హ్యాండ్ శానిటైజర్‌ను ఉపయోగించండి.

♦ ఇంట్లోకి తాజా గాలి..

ఇంట్లోకి తాజా గాలి ప్రవహించనివ్వండి. గదిలోకి వెలుపల గాలి ప్రవహించేలా కిటికీలను కాసేపు తెరవండి.
నీరు ఎక్కువగా తాగండి. చలికాలంలో చాలా మంది తక్కువగా నీరు తాగుతారు, దీని వలన నిర్జలీకరణం జరుగుతుంది.
రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినండి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు, డ్రై ఫ్రూట్స్, విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి.

♦ ధూమపానం నుండి దూరంగా ఉండండి...

సిగరెట్లు ఊపిరితిత్తులను బలహీనపరుస్తాయి. న్యుమోనియా ప్రమాదాన్ని అనేక రెట్లు పెంచుతాయి.
ఫ్లూ, న్యుమోనియా టీకాలు వేయించుకోండి.
పిల్లలు, వృద్ధులు ఇప్పటికే ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ముఖ్యంగా ఫ్లూ, న్యుమోనియా టీకాలు వేయించుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ టీకాలు వారిని తీవ్రమైన ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. శీతాకాలంలో అంటువ్యాధులు చాలా వేగంగా వ్యాపిస్తాయి, కాబట్టి జబ్బుపడిన వ్యక్తుల నుండి కొంత దూరం పాటించాలని డాక్టర్ అనిల్ కుమార్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు



**మధిర ప్రముఖ వైద్యులు డాక్టర్ కనకపుడి అనిల్ కుమార్**

## రహదారుల పక్కన గ్రానైట్ వ్యర్థాలు పడవేస్తే జరిమానా...

♦ మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** గ్రానైట్ వ్యర్థాలను ప్రధాన రహదారుల వెంట పారబోస్తే జరిమానా తప్పదని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఈ మేరకు గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు రహదారుల వెంట గత కొంతకాలంగా కొందరు గ్రానైట్ యజమానులు రహదారుల వెంట భారీ వాహనాలతో వ్యర్థాలను తీసుకువచ్చి పడవేయడం జరుగుతుందన్నారు. దీంతో అటువైపుగా ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నట్లు తెలిపారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దృష్టికి వచ్చిందన్నారు. కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఇకనుంచి రహదారుల వెంట గ్రానైట్ వ్యర్థాలను పడవేసే వారికి అక్షరాల రూ.10 వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. కావున గ్రానైట్ క్వారీ యజమానులు ఈ విషయాన్ని గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లేనియెడల మున్సిపల్ శాఖ తీసుకునే చర్యలకు బాధ్యులవుతారన్నారు.

## జమలాపురం వెంకటేశ్వర స్వామి సన్నిధికి పేరవంచ భక్త బృందం పాదయాత్ర



**కల్లూరు నవంబర్ 20 ప్రజా జ్యోతి:** కల్లూరు మండల పేరువంచ గ్రామ పంచాయితీ నుండి జమలాపురం లో కొలువైన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం పాదయాత్ర వెళ్తున్న భక్తులు ఇనపాల పుల్లమ్మ టీమ్ మరియు భక్త బృందం. పేరువంచ గ్రామం పాడి పంటలతో సుభిక్షంగా విరాజిల్లాలని తలపెట్టిన ఈ బృహత్తరమైన కార్యక్రమం లో పాల్గొని పాదయాత్ర ను జెండా ఊపి ప్రారంభించిన పేరువంచ, ముగ్గు వెంకటాపురం గ్రామం పంచాయితీ ల మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాస రావు సోదరులు, సీనియర్ నాయకులు కొండపల్లి రాధాకృష్ణ తో భక్త బృందంతో పాల్గొని భక్తులు చేసే పాదయాత్ర దిగ్విజయం గా జరగాలని, పాదయాత్ర చేస్తున్న భక్తులు యెక్క కోరికలు తీరాలని ఆశిస్తూ,మార్గం మధ్యలో తీసుకోవల్సిన జాగర్తలు తెలయచేసారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు మహిళా భక్తులు, పిల్లలు పాల్గొన్నారు.

## స్కూల్ ఆటో పేరుతో విద్యార్థులను పరిమితి మించి ఎక్కిస్తే చర్యలు తప్పవు

♦ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్కూల్ ఆటో పేరుతో విద్యార్థులను పరిమితి మించి ఎక్కిస్తే సహించేది లేదని, అలాంటి ఆటోలకి చర్యలు తీసుకోక తప్పదని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.గురువారం పాఠశాలల వాహనాలను ట్రాఫిక్ పోలీసులు తనిఖీ చేశారు. ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులు, స్కూల్ బ్యాగులు, లంచ్ బాక్సులు, వాటర్ బాటిళ్లతో కిక్కిరిసిపోయి ప్రయాణిస్తున్నారని గుర్తించి జరిమానా విధించారు. ఇలా ప్రయాణాలు చేయటం సరైంది కాదని.. చిన్న పొరపాటు జరిగినా ఘోరం తప్పదని,ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం కూడ రోడ్డు భద్రతా నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించటమే అని అన్నారు.ఈ రకమైన నిర్లక్ష్యపు రవాణా పద్ధతుల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనే విషయన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలి

ఎర్రుపాలెం మండలం హౌసింగ్ ఏఈ జాన్ రాథోడ్





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ఇల్లు లేని పేదలకు ఆసరాగా నిలుస్తున్నాయ్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు మండలం లో శరవేగంగా కొనసాగుతున్నాయి ఎర్రుపాలెం మండల హౌసింగ్ ఏఈ జాన్ రాథోడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం లో ఎపికైనా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను ముమ్మరంగా చేపడుతున్నారు ఈ ఏడాది ఆగస్టులో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు ముగ్గులు పోసుకొని నిర్మాణాలు చెప్పట్టారు బేస్మెంట్ లెవెల్ నుండి స్లాబ్ లెవెల్ వరకు వివిధ దశాలలో ఉన్నాయ్ ఆయన అన్నారు ఇటీవల మండలం పరిధిలో బనీగండ్లపాడు గ్రామానికి చెందిన లబ్ధిదారుడు లక్కీరెడ్డి రాంరెడ్డి కి మూడు లెవెల్స్ బిల్లులకు గాను 400000/ – మంజూరైనాయని ఇటీవల గృహప్రవేశం జరిగిందని ఆయన తెలిపారు ఆయన ఎంపీడీఓ సురేందర్ నాయక్ పంచాయతీ సెక్రటరీ అశోక్ కుమార్ పాల్గొన్నారు

## రాష్ట్ర స్తాయి అండర్ 17 ఖో ఖో టీం కి సెలెక్ట్ అయిన సిరిపురం ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు.





**మధిర ప్రజా జ్యోతి** రాష్ట్ర స్థాయి ఖో ఖో ఛాంపియన్స్ జట్టుకు ఎంపికైన మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు. గురువారం కల్లూరు లో జరిగిన జిల్లా స్థాయి ఖో ఖో పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి సెలక్షన్ జరగగా ఆ సెలక్షన్లో సిరిపురం ప్రభుత్వ హైస్కూల్ కు చెందిన నలుగురు బాలురు ఇద్దరు బాలికలు అండర్ 17 ఖో ఖో టీంకు సెలెక్ట్ అయినట్లు ఫిజికల్ డైరెక్టర్ కోటి పేర్కొన్నారు. సిరిపురం గ్రామం నుండి రాష్ట్ర స్థాయికి ఖో ఖో టీం కి సెలెక్ట్ కావటం సిరిపురం గ్రామానికి గర్వకారణం అని గ్రామ పెద్దలు కొనియాడారు. వారికి ట్రైనింగ్ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ యంగల కోటి ని అభినందించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం మురళీమోహన్ ఉపాధ్యాయులు సలీం ఇంద్ర కుమారి మేడం ఏసు పాదం మరియు స్కూల్ స్టాప్ విద్యార్థులను అభినందించారు.